749) కాంభోజి

ప|| ఉండ బాసీనడవిలో నొకతె నేను | ఎండలు నీడలు గాసీ నేమి సేతురా ||

చ|| చిన్ని నానడుము చూచి సింహాము దగ్గరెనంటా | ఉన్నతపు గుచముల కొరసె గరి |
మున్నిటి పొందులు వైరమునుజేసె మృగపతి | యిన్నిటికి నగ్గమైతి నేమిసేతురా ||

చ|| నిండు నానడపుచూచి నెమలి దగ్గరవచ్చె | బండు సేసి నారుసూచి పాయదు పాము |
రెండు జూచి పగయు గూరిమి దోచెనింతలోనే | యిండె పట్టె నిన్నిటికి నేమి సేతురా ||

చ|| కోరి నా పలుకువిని కోవిల దగ్గరవచ్చె | చేరీ నా మోవికిదె చిలుకనేడు |
గారవాన నిన్నియు వేంకటగిరి విభుడా | యేరా యిట్టె చేకొంటి వేమిసేతురా ||